APTEL /25/A2860

E వార్త NEWS

# సీమ వార్త
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సీమ వార్త తెలుగు దినపత్రిక ఏపీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా బ్యూరో ఇన్చార్జులు స్టాఫ్ రిపోర్టర్లు ఆర్సి ఇన్చార్జిలు వెంటనే కావలెను అర్హత కనీసం డిగ్రీ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

వివరాలకు సంప్రదించండి
చీఫ్ ఎడిటర్ బీరె ఈశ్వరయ్య
9490860881

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 184 | పేజీలు : 4 | శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

# సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

- అందుకే కొత్త పాసు పుస్తకాలు ఇస్తున్నాం
- జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామన్న సీఎం
- అవినీతి లేకుండా పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని, ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకువచ్చామన్న సీఎం



**అమరావతి**

భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదని అది జీవనాధారం, భద్రత, గౌరవమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్య ప్రజల ఆస్తులకు భద్రత ఇవ్వాలనే లక్ష్యంతోనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నట్లు బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడకు వచ్చినట్లు చంద్రబాబు తెలిపారు. మీ సంతోషంతో నా జన్మ ధన్యమైంది: పట్టాదారు పాస్‌పుస్తకం తమ చేతికందినప్పుడు ప్రజల్లో కలిగిన సంతోషం చూసి జన్మ ధన్యమైందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎంత విధ్వంసం అవ్వాలో అంత అయిందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయన్న సీఎం వాటిని ఇప్పుడు కూటని ప్రభుత్వం దారిలో పెడుతూ - మిగతా3లో

## నారీశక్తిని బలోపేతం చేద్దాం



- మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీ
- ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్
- లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- బ్లాగ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు
- ప్రభుత్వ, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా సహకరించాలి

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు

- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలి
- ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన పవన్
- వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని పిలుపు
- విద్యార్థులను ఎదుర్కోవడం కష్టమన్న పవన్



**అమరావతి**

వ్యవస్థలను మార్చే శక్తిగా యువత ఎదగాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఏయూ శతాబ్ది ఉత్సవ మెగాఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయంగా సరిగ్గా లేకపోతే తననైనా పక్కనపెట్టాలని సూచించారు. వైజ్ఞానికంగా, మేధోపరంగా దేశాన్ని అభివృద్ధిపథంలో - మిగతా3లో



## సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

- కేంద్రానికి స్టాలిన్ డిమాండ్
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆందోళన



## నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

- హర్మూజ్‌లోని భారత నావికులకు కేంద్రం అడ్వయిజరీ
- భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలి
- అవసరమైతే తప్ప బయటకు రావద్దు

## జగన్ మోహన్‌రెడ్డి మావిగన్ జోకర్

- 3 రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు
- వారసులం అని చెప్పుకునే జగన్, వైఎస్సార్ పేరు వాడుకున్నారు
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదు
- 'ఎక్స్' వేదికగా మండిపడ్డ షర్మిల



**అమరావతి**

జగన్ మావిగన్ జోకర్ అయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు, సోదరి వైఎస్ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసిన జగన్, సొంతానికి ప్యాలెస్?లు కట్టుకున్నారని ఆరోపించారు. అధికారం దూరమవగానే మావిగన్ పేరిట కొత్త వాదన వినిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ వారసులం అని చెప్పుకునే జగన్ ఆయన పేరును వాడుకున్నారు తప్పిస్తే, ఆయన ఆశయాలకు వారసులు కాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే - మిగతా3లో

## బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

- గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుంది
- "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు అని నేను చూశాను
- ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది.
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు





## లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

- 250 మందికిపైగా మృతి
- కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు
- తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు


## వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

- వైఎస్ చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి
- వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు
- వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు
- జగన్‌పై నిప్పులు చెరిగిన అచ్చెన్నాయుడు



**అమరావతి**

తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మార్చుకుని ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశాడని దుయ్యబట్టారు. సీఎం పదవి కోసం బాబాయి వైఎస్ వివేకాను హత్యచేసిన విషయం చిన్నపిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు తన చెల్లి పాదయాత్ర ఎలా చేసిందో చూశామన్నారు. పార్టీ కోసం కష్టపడిన చెల్లెలికి ఆస్తిని కూడా ఇవ్వకుండా బయటకు పంపేసిన పరిస్థితి చూశామని ధ్వజమెత్తారు. " ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయానికి ఎక్కడున్నారో జగన్ చెప్పాలి. ఇతర రాష్ట్రాల్లో ఉండాల్సిన అవసరం జగన్‌కు ఎందుకో చెప్పాలి. వైఎస్ చనిపోయారని తెలియకముందే జగన్ సంతకాలు సేకరించారు. వైఎస్ మరణంపై చాలామంది అనుమానాలు వ్యక్తం చేశారు. వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో - మిగతా3లో



## స్త్రీలనే కాదు- పురుషులను కూడా అనుమతించని ఆలయాలున్నాయి

- శబరిమల అంశంపై సుప్రీంకోర్టులో మూడో రోజు కొనసాగుతోన్న విచారణ
- కేంద్రం తరఫున వాదనలు సమర్పించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా
- దేశంలోని కొన్ని ఆలయాల్లో పురుషులకు అనుమతి లేదని పేర్కొన్న కేంద్రం

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణపై నిరసన
# పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వైకాపా నాయకులు

**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త:** పట్టణంలో గురువారం ఆంధ్ర జ్యోతి రాధాకృష్ణ పై వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి ర్యాలీగా బయలుదేరి స్థానిక పట్టణంలో గల పోలీస్ స్టేషన్ నందు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాధాకృష్ణ పై కంప్లైంట్ బుక్ చేయాలని వినతిపత్రం అందించిన మడకశిర వైసీపీ పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప గోవర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ మహిళలపై చేసిన వ్యాఖ్యలు/రాతలపై వైసీపీ నాయకులు, మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై వైసిపి నిరసనలు తెలియజేశారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన రాతలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని వైసీపీ నేతలు ఆరోపించారు. మహిళలను అవమానించడాన్ని జర్నలిజం లేదా విశ్లేషణ అని పిలవడం సరికాదని వారు



వ్యాఖ్యానించారు.

**చర్యలకు డిమాండ్:**

రాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని వైసీపీ నేతలు ఈర లక్కప్ప గోవర్ధన్ రెడ్డి గారు డిమాండ్ చేశారు . రాధాకృష్ణ తీరును నిరసిస్తూ వైసీపీ మహిళా నేతలు మడకశిర లో నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయ కర్త ఈరలక్కప్ప , రాష్ట్ర ఎస్ ఈ సి మెంబర్ గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర పంచాయతీ సెక్రటరీ నాగభూషణ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, మండల కన్వీనర్ టి. శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, నరసింహమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టిడి పల్లి రంగనాథ్,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిమ్మారెడ్డి, తాలూకా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు నరసింహ, తాలూకా యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, తాలూకా బూత్ కన్వీనర్ మల్లికార్జున, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, కౌన్సిలర్ ఆన్సర్ కన్, మండల నాయకులు హారే సముద్రం లక్ష్మీనారాయణ, పట్టణ నాయకులు మహిళా విభాగ నాయకురాలు అంజలి, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, రఘు, నగేష్, నరసింహులు, రమేష్, వసీం, చాంద్ బాషా, ఆదిరెడ్డిపల్లి మారుతి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి, బ్యాక్ లాగ్
# ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షలు

**లేపాక్షి సీమా వార్త ఏప్రిల్ 9 :**

రాష్ట్ర ప్రభుత్వం ఎం.జె.పి, ఎ.పి.బి.సి. డబ్ల్యూ.ఆర్.ఇ.ఐ. సొసైటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీ డియట్ మొదటి సంవత్సరం, బ్యాక్ లాగ్ తరగతులలో ప్రవేశాల కోసం ఉమ్మ డి ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు లేపాక్షి ఎం.జె.పి. గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ చందన గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ పరీక్షలు పారదర్శకంగా, క్రమ శిక్షణతో నిర్వహించ బడుతున్నాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పరీక్షల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 5వ తరగతి సెట్: ఈనెల 12 (ఆది వారం) ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు, అలాగే ఇంటర్మీడియట్ (ఆర్ జెసి సెట్ ) ఈనెల 19, (ఆదివారం) ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు. బ్యాక్‌లాగ్ ఏప్రిల్ 19 (ఆదివారం), మధ్యాహ్నం 02:30 నుండి సాయంత్రం 4:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, హాల్ టికెట్, అవసరమైన గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని గానీ, అధికారిక వెబ్‌సైట్‌ను గానీ సంప్రదించ వలసిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆఫీసి సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ డి టి వ్యవస్థాపక అధ్యక్షులు
# ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు: యుటిఎఫ్.

**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త :**పట్టణంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల 4వ వార్డ్ నందు మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.ఎన్. మాలింగప్ప ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు కే. భూతన్న , జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కరువు రక్కసితో, ఫ్యాక్షన్ భూతం పోటీ పడుతూ కరువు కాటుకు గ్రామాలు ఖాళీ అవ్వగా ,ఫ్యాక్షన్ పడగకు రక్తపు మడుగులతో అనంత నేల రోదిస్తున్న తరుణంలో దైవదూతగా 1969న కరువు నేలపై పాదము మోపి రాయలసీమ ఆరాధ్య దైవం థామస్ మన్రో రైత్వారి విధానాన్ని త్రికరణ శుద్ధిగా అమలు చేస్తూ (బావులు తవ్విస్తూ, చెక్ డ్యాముల నిర్మిస్తూ, విత్తనాలను మరియు క్రిమసంహారక మందులకు తక్కువ వడ్డీకి రుణ సదుపాయం కల్పిస్తూ) కరువు నేలను ఉద్యానవనంగా మార్చిన రౌతు బాంధవుడిగా, హరిజన గిరిజన వెనుకబడిన విద్యార్థుల కుటుంబాలలో వేలమంది ఐఐటి మరియు డాక్టర్ల తో ఫ్యాక్షన్ గడ్డపై విద్యా కుసుమాలను వికసింప చేసిన విద్యావేత్తగా, పేదలకు ముఖ్యంగా మహిళలకు వైద్యం అందక అర్ధాంతరంగా తనువులు చాలుస్తున్న సందర్భంలో ఆసుపత్రులను నిర్మించి, నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించి మానవత్వాన్ని చాటుకున్న కరుణామయుడిగా, తప్పు త్రోవ పట్టుతున్న యువతకు, అనాధలకు మరియు అనాధల ఆశ్రయం కోసం ఎదురుచూస్తున్న వికలాంగులకు, మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటుచేసి శిక్షణ ఇప్పించి వారి జీవితాల్లో వెలుగుల నింపిన ఆపద్బాంధవుడిగా, క్రీడా గ్రామాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది క్రీడాకారులను భారత వనికి అందించిన భాగ్య విధాతగా ,



కరువుకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న అనంతను విద్యా, ఉద్యోగ, ఉద్యాన, క్రీడా రంగాలలో అనంత అగ్రభాగాన ఉండే విధంగా జీవితకాలం అహర్నిశలు కృషిచేసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంత ప్రజల హృదయాలలో చరస్మరణీయుడిగా నిలిచిపోయిన మహోన్నతుడు అని పేర్కొన్నారు. కనుక ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయన కు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మడకశిర మండల గౌరవ అధ్యక్షులు ఈ.నరసింహమూర్తి, సి.పి.రవీంద్ర, బి. నంజప్ప, వి.హనుమంతరాయ్, ఎన్.రామాంజప్ప, ఎస్.నవీన్, డి.అశోక్ పాల్గొన్నారు.

# సంస్కృతి కళాశాలలో 4వ రోజు
# ఉత్సాహభరితంగా సాగిన ఐడిఈ బూట్ క్యాంప్.

**పుట్టపర్తి ఏప్రిల్09 (సీమవార్త బ్యూరో) :-**

పుట్టపర్తి సమీపంలోని సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న ఇన్నోవేషన్ డిజైన్ మరియు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఐడిఈ) బూట్ క్యాంప్ కార్యక్రమం నాల్గవ రోజు అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది.దేశంలోని 10 రాష్ట్రాల నుండి వచ్చిన 259 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు. గురువారం సెషన్ -12 మరియు సెషన్ -13 కార్యక్రమాలు ప్రముఖ నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.

సెషన్-12 "డిజైన్ మరియు ప్రజెంట్ యువర్ ప్రోడక్ట్" ఈ సెషన్‌ను ప్రముఖ ఇన్నోవేషన్ కోచ్ శ్రీ నవీన్ లక్కూర్ నిర్వహించారు. ఆయన తన అనుభవాన్ని పంచుకుంటూ, ఒక ఆలోచనను విజయవంతమైన ఉత్పత్తిగా ఎలా మలచుకోవాలో, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రోడక్ట్ డిజైన్ ఎలా చేయాలో వివరించారు. విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా ప్రజెంట్ చేయడం, పిచింగ్ నైపుణ్యాలు, వినియోగదారుల దృష్టికోణం వంటి అంశాలపై ప్రాయోగిక మార్గదర్శకత్వం పొందారు.

**సెషన్-13 "ఎక్స్పర్ట్ టాక్ "**

ఈ సెషన్‌ను డాక్టర్ ఎన్.వి.శివకిరణ్






ఎస్.మకం లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సస్టైనబుల్ టెక్నాలజీలు, స్టార్టప్ ఎకోసిస్టమ్ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి కోసం ఇన్నోవేషన్ పాత్ర వంటి అంశాలపై విశదీకరించారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే వ్యాపారాలను సృష్టించవచ్చని తెలిపారు.ఈ రెండు సెషన్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, వారి ఆలోచనలను ప్రాక్టికల్ ఉత్పత్తులుగా మార్చే దిశగా ప్రేరణనిచ్చాయి.ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని, చివరి రోజు పిచింగ్ సెషన్లు మరియు వాలెడిక్టరీ కార్యక్రమం నిర్వహించబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఎస్సీ హాస్టల్ వద్ద ఫాదర్ ఫెర్ర ర్ జయంతి వేడుకలు

**గోరంట్ల ఏప్రిల్ 9 సీమ వార్త.**

పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో గల ఎస్సీ హాస్టల్ వద్ద ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పెద్దింటి రమేష్ బాబు సైకిల్ నరసింహు లు వానవోలు నారాయణ మంద లపల్లి గంగప్ప శ్రీకాంత్ హేమంత్ రాజ్ విజయ్ M E F నాయకులు రమణ హనుమంత ఓబులేసు మధుసూదన్ నగేష్ విక్రమ్ వెంకటేష్ దండోరా నాయకులు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్... స్వర్ణ రథం సైకిల్స్ పంపిణీ.

.... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పంపిణీ.



**గోరంట్ల ఏప్రిల్ 9 సీమ వార్త.:**



గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయం లో స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర లో భాగంగా స్వచ్ఛరథం పుష్ కార్ట్ సైకిల్ పంపిణి కార్యక్రమం ఎంపీడీఓ కమలాభాయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి , తహసీల్దార్ మధునాయక్,టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సంజయ్ నాయక్, నాగే నాయక్, మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ నబిరసూల్, 5 మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్, జనసేన అధ్యక్షులు సంతోష్,మాజీ ఎంపీపీ నిమ్మలవిద్యాధరణి, మాజీ వార్డు మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కుమార్, రోహిత్,కక్కల రఘు నాథరెడ్డి, కురబ మల్లిఖార్జున వృసభ, శ్రీశైలం శ్రీనివాసులు పాల్గొన్నారు

## అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా రామాంజనేయులు నియామకం

**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్కి మడకశిర శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు ఎం యస్ రాజు కి మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కి, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తికి,

టిటిడి పాలకమండలి సభ్యులు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ అధ్యక్షులు వైద్యం శాంతారావు అన్నకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జమ్ముల బండ రామాంజనేయులు తెలిపారు గతంలో నాయి బ్రాహ్మణ జిల్లా సాధికారిక పనిచేయడం జరిగిందని దాంజీలను భాగంగానే తాను చేసిన పనికి గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## స్వతంత్ర సమరయోధుడు మెలవాయి గోవింద రెడ్డి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప

**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త**



స్వతంత్ర సమరయోధుడు మిలవాయి గోవిందరెడ్డి బుధవారం రోజున ఉదయం 8 గంటల సమయంలో స్వాతంత్ర సమరయోధులు మెలవాయి గోవింద రెడ్డి కన్నుమూశారు. వకీల్ సబ్ గా కూడా పని చేసిన విషయం తెలిసిందే అయన అంత్యక్రియలు మెలవాయి గ్రామ శివారులో సొంత వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించనున్నారు. ఈయన నీలం సంజీవరెడ్డి తో క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొని ఘనంగా సత్కరించబడిన విషయం తెలిసిందే.

కాగా గోవింద్ రెడ్డి ఇక లేరని తెలియగానే వైకాపా నాయకులు మడకశిర వైస్సార్సీపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప వారితో పాటు మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి , రాష్ట్ర పంచాయతీ సెక్రెటరీ నాగభూషన్ రెడ్డి, సిద్ధగిరి ఆనంద, కవిత అశోక్ రెడ్డి, రంగారెడ్డి,మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, పాపసాని పల్లి రవిశంకర్ రెడ్డి, నంజీ రెడ్డి పాపసాని పల్లి, వేణుగోపాల్ రెడ్డి,మెలవాయి శివానంద కలసి కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పోషణ పక్కవాడ కార్యక్రమం



**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త :**శాసనసభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు , మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమర్రి గవర్నమెంట్ హాస్పిటల్ నందు గురువారం పోషణ పక్కవాడ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు . ఈ కార్యక్రమంలో సీడీపీఓ నాగమలేశ్వారి, డాక్టర్ వినోద్ కుమార్ గర్భిణీ మహిళలు ,హాస్పిటల్ సిబ్బంది ,అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడి మృతి పట్ల సంతాపం



**మడకసిర ఏప్రిల్ 9 సీమ వార్త:** పట్టణానికి చెందిన అప్పిగారి సోదరుడు సుబ్బు అనారోగ్యంతో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఉపాధ్యక్షుల గుండుమల తిప్పే స్వామి సోదరులు గుండుమల చంద్రప్ప, మండల కన్వీనర్ కళ్ళుమరి నాగరాజు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

**కర్నూలు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్‌లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు. నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది. ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్‌కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు. అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు. కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్‌రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్. 2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్‌పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.




# మామిడి రైతులపై యుద్ధ ప్రభావం

**విజయవాడ :** భారత్‌లో మామిడి సీజన్ ప్రారంభమైందంటే ఎగుమతిదారులలో ఎంతో ఉత్సాహం కనిపిస్తుంది. కానీ, 2026 ఏప్రిల్ నెలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారతీయ మామిడి ఎగుమతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మేలైన రకాలపై ఆల్ఫాన్సో, కేసర్, మన తెలుగు రాష్ట్రాల్లోప్రసిద్ధి చెందిన బంగినపల్లి వంటి రకాల ఎగుమతులకు ఈ యుద్ధం పెద్ద అడ్డంకిగా మారింది. రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించింది. దీనికి తోడు ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడుల వల్ల ప్రధాన షిప్పింగ్ లైన్లు తమ నౌకలను కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా మళ్లించాల్సి వస్తోంది. ఈ మార్పు వల్ల ప్రయాణం కాలం విపరీతంగా పెరగడమే కాకుండా ఓడరేవుల్లో రద్దీ పెరిగి కంటైనర్లు సకాలంలో తిరిగి రావడం లేదు. మామిడి వంటి త్వరగా పాడైపోయే పండ్ల రవాణాకు రీఫర్ అని పిలిచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లు అత్యవసరం. ఈ కంటైనర్లలో ఉష్ణోగ్రతను కచ్చితంగా 11 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచాలి. భారత్ సొంతంగా ఈ రీఫర్ కంటైనర్లను తయారుచేయదు. మనం పూర్తిగా అంతర్జాతీయ షిప్పింగ్ లైన్లపైనే ఆధాపడుతున్నాం. యుద్ధం కారణంగా ఈ కంటైనర్ల రాకపోకలు మందగించడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వీటి కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కారణంగా రవాణా రంగంపై పడిన ఆర్థిక భారం సామాన్యులనుగ్ర్భాంతికి గురి చేస్తోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే సముద్ర రవాణా ఛార్జీలు కొన్ని మార్గాల్లో ఏకంగా 8 రెట్లు పెరిగాయి. యుద్ధం ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణించే నౌకలపై బీమా ఛార్జీలు, అదనపు పన్నులు భారీగా పెరిగాయి. కేవలం మార్చి నెలలోనే రీఫర్ కంటైనర్ల ఛార్జీలు వెయ్యి డాలర్లు వరకు పెరిగాయి. కొన్ని మార్గాల్లో సుమారు నాలుగువేల డాలర్ల వరకు అదనపు పన్నులు విధిస్తున్నారు. ఇది సాధారణ రవాణా ఖర్చు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రపంచ మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రమగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పండే మామిడిలో 44 శాతం అంటే సుమారు 20.68 మిలియన్ టన్నులు భారత్ నుంచే వస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 56.5 మిలియన్ డాలర్ల విలువైన 29,938 టన్నుల తాజా మామిడి ఎగుమతి చేసింది. మన ఎగుమతుల్లో 40 శాతం నుంచి 45 శాతం వాటా గల్ఫ్ దేశాలదే. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉండే పీక్ సీజన్‌లో ఎగుమతిదారులకు ఇప్పటికే భారీ ఆర్డర్లు ఉన్నాయి. మామిడి పండు కోసిన తర్వాత కేవలం 28 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. సముద్ర మార్గంలో ప్రయాణ కాలం పెరగడం వల్ల పండ్లు గమ్యస్థానానికి చేరే లోపే పాడైపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఎగుమతిదారులు విమాన రవాణాను ఎంచుకోవాల్సి వస్తోంది. సముద్ర రవాణా ఖర్చు కేజీకి 50 నుంచి 80 రూపాయలు. విమాన రవాణా ఖర్చు కేజీకి 240 రూపాయల నుంచి 300 రూపాయలు. విమాన రవాణా దాదాపు ఐదు నుంచి ఆరు రెట్లు ఖరీదైనదిగా కావడంతో ఎగుమతిదారుల లాభాలు తగ్గిపోతున్నాయ. ఈ సంక్షోభం కేవలం ఎగుమతిదారులకే పరిమితం కాలేదు. మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని రైతులకు కూడా ఇది పెద్ద దెబ్బ. ఎగుమతులు నిలిచిపోతే, ఆ నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌కు మళ్లుతాయి. దీని వల్ల దేశీయంగా మామిడి ధరలు భారీగా పడిపోయి రైతులకు కనీస పెట్టుబడి పోటీని ఎదుర్కోవడంలో కూడా భారత్ వెనుకబడే అవకాశం ఉంది. ఈ సమస్య కేవలం మామిడికే పరిమితం కాలేదు. అరటి, ద్రాక్ష, ఉల్లిపాయలు, సీ ఫుడ్ వంటి త్వరగా పాడైపోయే వస్తువులపై కూడా ఈ ప్రభావం పడింది. ముంబైలోని జీఎన్పీటీ ఓడరేవులో వందలాది కంటైనర్లు నిలిచిపోయాయి.



## కులరాజకీయాలు....
## పెరుగుతున్న ఒత్తిడి

**నెల్లూరు :** రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రభావం రోజు రోజుకు పెరుగుతోంది. ఒకప్పుడు పార్టీల అంతర్గత వ్యవహారాలుగా ఉన్న కుల ఆధారిత నిర్ణయాలు ఇప్పుడు బహిరంగ చర్చలకు వస్తున్నాయి. ప్రజలు కూడా తమ వర్గాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు, ఏ మేరకు అవకాశాలు కల్పిస్తున్నారు అనే విషయాలను నేరుగా ప్రశ్నించే స్థాయికి వచ్చారు. ఇది రాజకీయ వ్యవస్థలో ఒక పెద్ద మార్పుగా భావించవచ్చు. ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకున్నప్పటికీ, అది ఎక్కువగా పార్టీ లోపలే పరిమితమయ్యేది. సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని వర్గాలకు ఎక్కువ అవకాశాలు, మరికొన్ని వర్గాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతూ వచ్చేది. అయితే, ఈ అసమానతలను చాలా వర్గాలు సహజంగా అంగీకరించేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది. ఈ వర్గం చాలా కాలంగా ఎస్టీ హోదా కోసం డిమాండ్ చేస్తోంది. అదే విధంగా చిత్తూరు జిల్లాలో రెల్లి సమాజం గణనీయంగా ఉంది. వీరు వ్యవసాయం, సంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తూ ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన గుర్తింపు లేదని భావిస్తున్నారు. ఇక ఉమ్మడి కృష్ణా జిల్లా లో వైశ్య వర్గం కూడా ఇప్పుడు రాజకీయంగా చైతన్యం పొందుతోంది. తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ వారు కూడా తమ డిమాండ్లను బలంగా వినిపిస్తున్నారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లో కేవలం కాపు వర్గం మాత్రమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలు కూడా గణనీయంగా ఉన్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా ప్రతి జిల్లాలోనూ కొన్ని వర్గాలు తమకు సరైన అవకాశాలు లభించడం లేదని భావిస్తున్నాయి. ఇప్పటి వరకు నియోజకవర్గాల సంఖ్య పరిమితంగా ఉండటం, పోటీ తీవ్రంగా ఉండటంతో ఈ అసంతృప్తి అంతగా బయటకు రాలేదు. కానీ పరిస్థితులు మారుతున్నాయి. త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన కారణంగా సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రతి వర్గం తమకు ఎక్కువ ప్రాధాన్యం కావాలని కోరుతోంది. ముఖ్యంగా మండలాలు, పట్టణ స్థాయిలో నాయకత్వం వహిస్తున్న సామాజిక వర్గాల నేతలు ఈ డిమాండ్లను ముందుకు తెస్తున్నారు. ఇది క్రమంగా రాష్ట్ర స్థాయిలో పెద్ద చర్చగా మారుతోంది. అన్ని రాజకీయ పార్టీలపై ఈ ఒత్తిడి పెరుగుతోంది. ప్రతి వర్గాన్ని సంతృప్తి పరచాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల్లో టికెట్ల కేటాయింపు ప్రక్రియ పార్టీలకు పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది. సమతుల్యత పాటించకపోతే అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిజంగా కత్తిమీద సాములా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల భూమిపై కన్నేశారని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో భూ వివాదాలకు తెరలేపారని, పట్టా పుస్తకంపైన జగన్ ఫొటో వేసుకున్నారని గుర్తు చేశారు. ఆస్తి మీదైతే- ఫొటో ఆయనది ఉండేదని అన్నారు. గత పాలకులు చేసిన అక్రమాలు, పాపాలు ఇప్పటికీ ఇంకా వెంటాడుతున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. గత పాలకులు చేసిన పనులు చూస్తే మతిపోయిందని, నూటికి 90 శాతం రెవెన్యూ సమస్యలపైనే అర్జీలు వచ్చేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మీకు భూ హక్కు ఇచ్చే బాధ్యత తీసుకోవాలని అప్పుడే సంకల్పించినట్లు చంద్రబాబు తెలిపారు. 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు. 16,816 గ్రామాలు రీ సర్వే చేయాలన్నారు. ఇప్పటికే 21.23 లక్షల కొత్త పాస్ పుస్తకాలు ప్రజలకు ఇచ్చామని తెలిపారు. జూలై నాటికి 9 లక్షల పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 80 లక్షల పాస్ పుస్తకాలు ఇవ్వాలని చంద్రబాబు వివరించారు.

## వైఎస్ మరణం వెనుక జగన్ హస్తం ఉందని అప్పట్లో బొత్సనే చెప్పారు

-మొదటిపేజీ తరువాయి

బొత్సనే చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి జగన్ కారణమనే అనుమానం వస్తోంది. పదవి కోసం తల్లి, చెల్లి, బాబాయ్, ఎవరినీ జగన్ వదలరని అందరికీ తెలుసు. జగన్‌ను సీఎం చేసేందుకు ఆయన చెల్లి ఎంతో కష్టపడింది. కష్టపడిన చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటేశారు. చెల్లికి సమాన వాటా ఇవ్వాలని చెబితే తల్లినీ బయటకు పంపిన వ్యక్తి జగన్" అని మంత్రి అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. " వైఎస్ చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలి. వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా?. ఏం జరిగిందో నిర్ధారణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాల సేకరణ చేస్తారా?. రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు, మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్యసమాజంలో ఎవరూ ఇలాంటి పనిచేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే, ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకొని ఎలా ప్రవర్తించారో చూశాం."

## జగన్ మోహన్‌రెడ్డి 'మావిగన్' జోకర్

-మొదటిపేజీ తరువాయి

జగన్ సీఎం అయ్యి కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారు : వైఎస్సార్ వ్యతిరేకించినా బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారని జగన్?ను నిలదీశారు. దళితులు, క్రిస్టియన్లపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్ ప్రజాప్రస్థానం పాదయాత్రకు నేటికి 23 ఏళ్లు అయ్యాయని వైఎస్ షర్మిలా గుర్తుచేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు 1457 కిలోమీటర్లు వైఎస్సార్ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. వైఎస్సార్, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ అధికారంలో తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకంగా ఉండిపోయారన్నారు. ్ా= ఐడియాలజీ కాంగ్రెస్?తోనే సాధ్యమని పేర్కొన్నారు.

**వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే**

మాట తప్పం, మడమ తిప్పం అనే వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే జగన్ చేసిందేమిటని షర్మిలా నిలదీశారు. పూర్తిగా మద్యనిషేధం విధిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఓన్లీ క్యాష్ అంటూ కల్తీ మద్యం అమ్మడం మాట తప్పడం కాదా అని విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్ హయాంలో మొదలైన ఉపాధిహామీ పథకం ఇప్పుడు నిర్వీర్యం అవుతుంటే జగన్ నోరు మెదపకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని 'ఎక్స్' వేదికగా షర్మిల ప్రశ్నించారు.

**సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్**

అలాగే సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం కన్నీళ్ల నుంచి పుట్టిందే అని వైఎస్ షర్మిలా తెలిపారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ పక్కా ఇళ్లు, పావుల వడ్డీకే రుణాలు, 108/104 అంబులెన్స్ సేవలు ఇలా ప్రతీది ఒక చరిత్ర అని వెల్లడించారు. మిగతా రాష్ట్రాలకు ఆనాడు వైఎస్సార్ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్ ఐడియాలజీ బ్రతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే అన్నారు. మహానేత ఆశయాలు మళ్లీ కాంగ్రెస్?తోనే సాధ్యం అన్నారు.

## దేశాన్ని నడిపించే వారే నిజమైన హీరోలు



-మొదటిపేజీ తరువాయి

నడిపించిన మహనీయులనే నిజమైన హీరోలుగా యువత గుర్తించాలని పవన్ కల్యాణ్ సూచించారు. విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల మెగా కల్చరల్ ఫెస్ట్‌లో పవన్ ప్రసంగించారు. చదువులు పూర్తి చేసుకున్న యువత వ్యవస్థల్లో మార్పు తీసుకువచ్చే బలమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

'దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. చరిత్ర చదివినప్పుడు, భగత్‌సింగ్ గురించి తెలుసుకున్నప్పుడు దేశం కోసం ఎంతమంది చనిపోయారో తెలుసుకుంటే మనకు స్వార్థంగా ఉండాలనిపించదు. చాలా బాధ్యతగా భావితరాల కోసం పని చేయాలి. అందరూ రాష్ట్రం ఏమైపోతుందోనని భయపడుతున్నప్పుడు ఇక్కడి బిడ్డల కోసం, చెల్లెమ్మల భవిష్యత్తు కోసం నిలబడ్డా. గెలుస్తామో, ఓడతామో తర్వాత విషయం పొలిటికల్‌గా పవన్ కల్యాణ్ సరిగా పని చేయకపోతే పక్కన పెట్టేయండి. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలి. అది సక్రమంగా ఉండాలి. లేకపోతే ఒక తరమే నాశనమైపోతుంది. 1970, 1980ల్లో సాధ్యంకాని భావజాలాన్ని నమ్మి చాలా మంది అడవుల్లో చనిపోయారు. అది నాకు చాలా బాధ కలిగించింది. ఈ విషయం 2014లో అయితే చెప్పేవాణ్ని కాదు. ఇప్పుడు నలిగి, దెబ్బతిని మాట్లాడుతున్నా. మనం కలిసే వ్యక్తుల్లో అందరూ నచ్చకపోవచ్చు. వారిలో మంచినే తీసుకోండి'. –పవన్? కల్యాణ్?, ఉపముఖ్యమంత్రి

అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కన్నా విద్యార్థులను ఎదుర్కోవడమే కష్టమని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల వద్ద తెలివి కాకుండా మనసే వాడతానన్నారు. దేశాన్ని మార్చే భావితరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పవన్ చెప్పారు. యువత నేరుగా రాజకీయాల్లోకి రాకపోయినా ఒక భావజాలాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మన ఆలోచనలు, చర్యలే భవిష్యత్తును నిర్ణయిస్తాయి: దేశం ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంతో వెళ్తుండగా, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం కొత్త ఆవిష్కరణలు, ఆలోచనలతో పునర్నిర్మాణం దిశగా అడుగులు వేస్తుంని పవన్? అన్నారు. మన భవిష్యత్తును పరిస్థితులు కాదు, మన ఆలోచనలు, చర్యలే నిర్ణయిస్తాయన్నారు. యువత విజ్ఞానం, ఆలోచనలు సామాజిక సమస్యల పరిష్కార మార్గాలుగా రూపాంతరం చెందాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించిన ఆయన వారితో ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఏయూ వీసీ రాజశేఖర్, ఫెస్ట్ నిర్వాహకులు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త

# హంసవాహనంపై ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం.

**- పోటెత్తిన జనసందోహం నడుమ వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు.**

**- సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా ముగింపు.**

**అమడగూరు,ఏప్రిల్,08:- సీమ వార్త**





అమడగూరు మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి హంసవాహన సేవతో అంగరంగ వైభవంగా ముగిశాయి.ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని హంసవాహనంపై ప్రత్యేకంగా అలంకరించి,విద్యుత్ దీప కాంతులతో మెరిసే పల్లకిలో ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపును ప్రారంభించారు.బస్టాండ్ పురవీధుల గుండా ఆనవాయితీగా నిర్వహించే ఉట్టి వరకు అమ్మవారి ఊరేగింపు వైభవంగా సాగింది.అడుగడుగునా భక్తులు అమ్మవారికి పసుపు,కుంకుమ,టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.విద్యుత్ దీపాల వెలుగులో హంసవాహనంపై అమ్మవారు భక్తులకు కనువిందు చేయగా,జై చౌడేశ్వరి మాత నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఓ.రామకృష్ణ జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు ఉత్సవ నిర్వహణలో ఉభయదారులుగా వ్యవహరించారు. ఓ.రామలక్ష్మమ్మ, జి.శాంతమ్మ, జి.రామమూర్తి, జి.నితిన్,జి.ఆర్ హర్షిత, జి.నియాతి, టి.లావణ్య,టి.తేజస్,జి.తనయ్ రామ్,అలాగే కుటుంబ సభ్యులు ఓ.శ్రీనివాసులు, ఓ.బాలకృష్ణ, ఓ.రామస్వామి బంధుమిత్రులతో కలిసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఉట్టి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.చివరి రోజు కావడంతో పోటెత్తిన జనసందోహం నడుమ అమ్మవారి ఊరేగింపు అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా ఊరేగింపులో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో వైభవంగా ముగిసిన అమ్మవారి జ్యోతి,తేరు బ్రహ్మోత్సవాలు.

**- శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి శ్రీ జ్యోతి,తేరు ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు... ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి.**

**- ఆకర్షణగా నిలిచిన శ్రీ చౌడేశ్వరి దేవి నూతన బ్రహ్మరథోత్సవం**

**అమడగూరు,ఏప్రిల్,09:- సీమ వార్త**







శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాలు కనుల పండుగగా అంగరంగ వైభవంగా ముగిశాయి.మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి శ్రీ జ్యోతి,తేరు బ్రహ్మోత్సవాలకు సహకరించిన భక్తాదులకు,గ్రామస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు ,ప్రజలకు మాజీ జడ్పిటిసి ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ,శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి బ్రహ్మోత్స ఉత్సవాలు మండల ప్రజల సహకారంతో అంగరంగ వైభవంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు.అమ్మవారిఉత్సవాలను ఎంతో ప్రశాంతంగా నిర్వహించడంలో అందరూ సమిష్టిగా కృషి చేశారన్నారు.శ్రీ జ్యోతి,తేరు ఉత్సవాలకు హాజరైన అశేష జనవాహని సందోహనికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి త్రాగునీరు,విద్యుత్ లైట్లు,తదితర మౌలిక సదుపాయాలు కల్పించమన్నారు.ఈ ఎడాది అమ్మవారి శ్రీజ్యోతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు.అమ్మవారి జ్యోతి ఉత్సవాలకు ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ సిబ్బందికి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ నిర్వహించిన పోలీస్ సిబ్బందికి,పారిశుధ్య పనులను చేసిన పంచాయతీ రాజ్ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు,ఆలయ కమిటీ సభ్యులకు, భక్తాదులకు,మండల ప్రజల తోపాటు,ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా,రాయలసీమ, కర్ణాటక, తమిళనాడు ,కేరళ,భక్తులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అని ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫ్యాప్టో ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన......




**నంబులపూలకుంట: ఏప్రిల్ 9 (సీమవార్త):** ఉద్యోగ ఉపాధ్యాయులకు 12వ పిఆర్సి కమిషన్ నియమించి, పిఆర్సి ఇప్పటికే ఆలస్యమైన దరిమెల 30% మధ్యంతర భృతి ప్రకటించాలని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గౌస్ లాజాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఫ్యాప్టో ఆధ్వర్యంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రాల వద్ద తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నాటి ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయక కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మంచి పిఆర్సి ఇస్తామని, ఆలస్యం అవుతున్న నేపథ్యంలో కరువు భత్యం ప్రకటిస్తామని, దీర్ఘ కాలిక బకాయిలను చెల్లిస్తామని, సిపిఎస్ జిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని, పెండింగ్ డిఎ లను ప్రకటిస్తామని, మెమో 57 రాష్ట్రంలో అమలు చేస్తామని కారుణ్య నియామకాలు కాలయాపన లేకుండా వెంటనే చేపడతామని ఉద్యోగ ఉపాధ్యాయులకు హామీలిచ్చి నేడు అమలు మరిచారని విమర్శించారు.12వ పిఆర్సి ఇప్పటికే మూడు సంవత్సరాలు ఆలస్యమైందని, కనీసం పిఆర్సి కమిషన్ కూడా ప్రభుత్వం నియమించలేని స్థితిలో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి పిఆర్సి కాలయాపనతో ఉద్యోగి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నాడని, పిఆర్సి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో 30% మద్యంతర భృతి తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 30 వేల కోట్ల దీర్ఘకాలిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని, వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి విడతల వారీగా ఉద్యోగి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యాసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ నాలుగు డిఏలు పెండింగ్లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న 4 డిఎ లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, 57 మెమో అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ కిందికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి సర్వీసులు సమస్యను పరిష్కరించాలని, కారుణ్య నియామకాలను కాలయాపన చేయకుండా తక్షణం నియామకాలను చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సమస్యను పరిష్కరించి, అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలో బోధనేతర కార్యక్రమాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ను, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలు ఎయిడెడ్ యాజమాన్యాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మంచిది కాదని, తక్షణం ఉద్యోగ సంఘాలను సమావేశపరిచి ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు కోశాధికారి గోపాల్, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ చంద్ర, కో-చైర్మన్ సమి ఉల్లా, ఎస్ టి యు గోపాల్ నాయక్,జాఫర్ హుస్సేన్, వెంగమ నాయుడు, యుటిఎఫ్ రామకృష్ణ నాయక్, లక్ష్మీనారాయణ, బాబు, ఏపీటీఎఫ్ అశోక్ కుమార్, ముత్యాలప్ప, రాజశేఖర్, పిడి అసోసియేషన్ అంజనప్ప ,రామకృష్ణ హెచ్ఎం అసోసియేషన్ మనోజ్, వైయస్ఆర్టిఏ రమణారెడ్డి ,మస్తాన్, ప్రకాష్ డిటిఎఫ్ షర్ఫుద్దీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాటు ట్రైనింగ్ కు....10 మంది ఎంపిక.

**.... ఎస్ ఎ పి ఎస్ జూనియర్ కళాశాలలో... విద్యార్థులకు ఉద్యోగ శిక్షణ ఇంటర్వ్యూలు.**

**గోరంట్ల ఏప్రిల్ 9 సీమ వార్త.**




గోరంట్ల పట్టణంలోని ఎస్ ఎ పి ఎస్ జూనియర్ కళాశాలలో గురువారం జే కే మైనీ కంపెనీ ఆధ్వర్యంలో వాజ్పేయి గెలిచారు ప్రముఖ కంపెనీలో ఉద్యోగాల ఎంపికై ఏడాది పాటు ట్రైనింగ్ ఇచ్చేందుకుగాను విద్యార్థుల ఎంపిక కార్యక్రమాల నిర్వహించారు.ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదిమంది విద్యార్థులు ఏడాదిపాటు ఉచితంగా ట్రైనింగ్ పొందిందుకై ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు ఎన్ టిటిఎఫ్ మేనేజర్ నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో పదిమంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కరక్కాన్ని కెంపుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో... తీరని గ్యాస్ కొరత






**యాడికి ఏప్రిల్ 9 సీమ వార్త**

మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పత్రికాకు వివరించడం జరిగింది. ఈరోజు రెండు లారీలకు లోడ్ వస్తే మధ్యాహ్నం 2: గంటలకు అయిపోయింది. దీని కారణం ఆటోలో సిలిండర్లు బయటకు పంపిస్తున్నారు పల్లెలకు అంటున్నారు కానీ పల్లెల్లో ఎక్కడ చూసినా ఆటో వాళ్ళు ఆఫీస్ దగ్గర పోయి తీసుకోవాలని చెప్తున్నారు. మరి ఈ సిలిండర్ లను ఎక్కడికి పోతున్నాయి అని అడగడం జరిగింది. ఆఫీస్ దగ్గరకు వచ్చిన కస్టమర్లకు కనీసం ఎండాకాలం తాగడానికి మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయడం లేదు.

ఇక్కడ పోలీస్ సిబ్బంది. రెవెన్యూ సిబ్బంది దగ్గరుండి గ్యాస్ అందరికి అందేలా చూడాలని పోలీస్ శాఖ వారితో రెవెన్యూ శాఖ వారిని కోరడం జరిగింది. లేకపోతే ఈ విషయం కలెక్టర్ గారి దృష్టికి తీసుకుపోతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో MRPS మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ ప్రధాన కార్యదర్శి జానకి రాముడు డేవిడ్ చంద్రశేఖర్ రమణయ్య శివ తదితరులు పాల్గొన్నారు

## జలధార జల హారతి




## కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.......

**నంబులపూలకుంట: ఏప్రిల్ 9 (సీమవార్త):** నంబులపూలకుంట మండలంలోని పి.కొత్తపల్లి, నంబులపూలకుంట గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ వి.లోకేశ్వర రెడ్డి నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం సంబంధించి గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల కొరకు చేపట్టవలసిన 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేయాలని గ్రామసభలలో పనులను గుర్తించి తీర్మానించడం అయింది. భూగర్భ జలాలు పెంపొందించాలంటే ముఖ్యంగా అన్ని కుంటలు, చెరువుల పునరుద్ధరణలో భాగంగా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా కాంటూర్ కందకాలు త్రవ్వించడం, ఫారం ఫండ్స్ నిర్మాణం, చెక్ డ్యామ్స్ నిర్మాణం, అలాగే కాలువలలో పూడిక తీయడం, సప్లై అండ్ ఫీడర్ ఛానల్స్ ను పునరుద్ధరించడం, కట్ట బలోపేతం, కంప చెట్లు తొలగింపు వంటి పనులను ఈ 100 రోజుల కార్యచరణలో పునర్నిర్మించుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు ఎకరా(40 కుంటలు )పొలంలో 2 సెంట్లు నీరు ప్రవహించే పల్లానికి ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని, పొలం చుట్టూ గట్లు నిర్మాణం చేసుకోవాలని, పొలాల్లో జనుము, జీలుగా,పిల్లి పెసర వంటి విత్తనాలు చల్లాలని, నేల కోతకు గురి కాకుండా గ్రీన్ కవర్ గా ఉపయోగపడుతుందని అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు వారి పొలాలలో బోర్ వెల్స్ చుట్టూ రీఛార్జ్ పిట్ ఏర్పాటు చేయాలని, దీని వల్ల భూమిలో తేమ శాతం పెరిగి, మరియు భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క జలధార - జలహారతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, భూగర్భ జలాలు ప్రస్తుతం 20 మీటర్ల లోతులో ఉన్న దశ నుండి ఈ కార్యక్రమం ద్వారా నీటి మట్టాన్ని 3 నుండి 6 మీటర్లకు పెంచాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తో పాటు ఇూూ శ్రీధర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు ఖ. ముబారక్ , వీ. రమేష్ , ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ రైతులు మరియు సాగునీటి సంఘాల సభ్యులు మరియు ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్

**తిరుపత్రి విమానాశ్రమయంలో మర్యాదపూర్వక భేటి**

**లిఎమ్మెల్యే సునీతను కలిసిన అనంతపురం జిల్లా పోలీస్ అధికారులు**





**అందర్నీ ఆప్యాయంగా పలుకరించిన ఎమ్మెల్యే సునీత**

**అనంతపురం ఏప్రిల్ 9 సీమ వార్త.:** భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881